# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 104 గురువారం 15-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రై కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349








## సంక్రాంతి మరియు ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా....




ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి నియోజకవర్గం: -

ఉప్పల వెంకటేష్ ప్రజా నాయకుని జన్మదిన సందర్భంగా మెదటగా తలకొండపల్లి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని పడకల్ గ్రామంలో మరియు కడ్తల్ మండల కేంద్రం లో .మాడ్గుల్ మండల కేంద్రం లో .అమన్ గల్ మండల కేంద్రం లో వెల్దండ మరియు కల్వకుర్తి మండలం లో .పుట్టినరోజు సందర్భంగా వివిధ మండలాల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కేక్ కటింగ్ చేసి మండల నాయకులతో మిఠాయిలలు పంచుకొని ఘనంగా పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది

అదేవిదంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతి 3000 రూపాయలు పట్టుచీర రెండవ బహుమతి పట్టుచీర 2000 రూపాయలు

5 పట్టుచీరలు మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి బహుమతులు ఉప్పల వెంకటేష్ అందజేయడం జరిగింది




## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసు..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసు నమోదైంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు ఫైల్ చేశారు. కాగా, జీహెచ్ఎంసీ పునర్విభజనపై మాట్లాడిన తలసాని.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తలసాని తన వ్యాఖ్యలను ఇప్పటికే వెనక్కి తీసుకున్నారు. మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్పై కేసు నమోదు అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత తలసాని వ్యాఖ్యలు చేశారని.. కాంగ్రెస్ నేత రవి కిరణ్ ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మాజీ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. ఇదే కాకుండా మహంకాళి పోలీస్ స్టేషన్‌లో కూడా కేసు నమోదైనట్లు సమాచారం. సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ ఆదేశాలతో ఆ పార్టీ నాయకులు మహంకాళి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లుతెలుస్తోంది.

2 లో

## సంక్రాంతి సందర్భంగా చిలుకూరులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 14 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో చిలుకూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14,15,16 మూడు రోజులు నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఎస్సై హనుమనాయక్, సర్పంచ్ కొళ్ళు పుల్లమ్మ/ నాగయ్య, పోటీలను ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వాన్ని ఇస్తాయని వారు పేర్కొన్నారు . క్రీడలు క్రీడా స్ఫూర్తితో ప్రశాంతంగా ఆడాలని క్రీడాకారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ మరియు చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ మరియు గ్రామ పెద్దలు యువకులు, యువజన, నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

## తెలంగాణలో పండుగ వేళ వెదర్ ఛేంజ్..



పండుగ వేళ తెలంగాణలో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నట్లు తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో 65 రోజుల తర్వాత.. తొలకరి జల్లు కురిసిందని వెల్లడించారు. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. కాగా, ఈ అకాల వర్షాలతో రాష్ట్ర ప్రజలకు చలి నుంచి ఉపశమనం లభించింది. తెలంగాణలో ఇటీవల చలి పులి పంజా విసిరిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. పొగమంచుతో ప్రయాణాలు కష్టమయ్యాయి. అయితే ఇప్పుడు చలి కాస్త తగ్గుముఖం పట్టింది. ఉష్ణోగ్రతలు పెరిగాయి. కాగా, సంక్రాంతి పండుగ వేళ తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురవనున్నట్లు తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. తెలంగాణలో బుధవారం (జనవరి 14) పలు జిల్లాల్లో ఆకస్మికంగా వాతావరణం మారిపోయింది. దీంతో హైదరాబాద్‌లో బుధవారం రాత్రి పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిశాయి.

2 లో

## నేరేడుచర్లలో భోగభాగ్యాల భోగి సంబరాలు




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జనవరి 14

నేరేడుచర్ల శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భోగభాగ్యాల భోగి ఉత్సవ సంబరాలు బుధవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. చీకట్లను చీల్చుకుంటూ వచ్చే వెలుగులు అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకుంటూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి భారత్ మాతాకీ జై అంటూ అగ్నిసాక్షిగా సంబరాలు నిర్వహించారు. ఈ భోగి సంబరాలలో ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ న్యాయవాది గూడూరు శ్రీనివాస్ పాల్గొని నాలుగు రోజులు జరుపుకునే భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండుగ ప్రాధాన్యతను సంప్రదాయాలను వివరించారు. ఈ వేడుకలలో గెల్లి శ్రీనివాసరావు, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, మాశెట్టి మోహన్, చామకూర వీరయ్య గౌడ్, నోముల మల్లేశం, వెంపటి వెంకన్న, బలగం రాము, కందిబండ రవి, నీల శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాస్, గరినే సతీష్, పివిటి ,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారద మోహన్ రెడ్డి, శేఖర్ చారి, మల్లికంటి శ్రీను, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిక్ వి108ఎ క్యాలెండర్ ఆవిష్కరణ...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి -

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలను మరింత విస్తరించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు కోరారు. మంగళవారం రాత్రి పట్టణంలోని వాసవి క్లబ్ భవనంలో డిస్టిక్ వి108ఎ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గవర్నర్ పరిధిలోని తొమ్మిది జిల్లాలలో సేవలు పెద్ద ఎత్తున చేపట్టి ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని రమేష్ బాబు కోరారు. 108 ఎ పరిధిలో మొట్టమొదటిసారి క్యాలెండర్ రూపొందించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలకు వన్నె తెస్తామన్నారు. సేవలు చేసే ప్రతి క్లబ్ కు ప్రశంసా పత్రాలు, మొమెంటో లు బహుకరిస్తామని సేవలను పెద్ద ఎత్తున ప్రణాళిక బద్ధంగా చేపడుతామని చెప్పారు. ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కల్వ హరికృష్ణ, క్యాబినెట్ సెక్రెటరీ చంద్రశేఖర్ వలకొండ, క్యాబినెట్ ట్రెజర్ చిదిరె శ్రీనివాస్, ఆర్ సి మలిపెద్ది శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ కె సి జి ఎఫ్ కల్మిచర్ల గోపాల్, జాయింట్ సెక్రెటరీ లు గుగ్గిళ్ళ శంకర్, జూలూరు సత్యం, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రచార కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్,కోఆర్డినేటర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్లు బాదం రాఘవేందర్, పురం రాజేందర్, కల్వకుర్తి ప్రెసిడెంట్ సాయి లక్ష్మి, కార్యదర్శులు గోవిందు సంతోష్, గోవిందు మౌనిక, మాజీ అధ్యక్షులు దాచేపల్లి మనోహర్, కూన సంతోష్, కల్వా ఆంజనేయులు,గుబ్బ కిషన్, నరసింహులు గుప్త, గుబ్బ ప్రభాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పండుగ వేళ వెదర్ ఛేంజ్..



పండుగ వేళ తెలంగాణలో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నట్లు తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో 65 రోజుల తర్వాత.. తొలకరి జల్లు కురిసిందని వెల్లడించారు. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. కాగా, ఈ అకాల వర్షాలతో రాష్ట్ర ప్రజలకు చలి నుంచి ఉపశమనం లభించింది. తెలంగాణలో ఇటీవల చలి పులి పంజా విసిరిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. పొగమంచుతో ప్రయాణాలు కష్టమయ్యాయి. అయితే ఇప్పుడు చలి కాస్త తగ్గుముఖం పట్టింది. ఉష్ణోగ్రతలు పెరిగాయి. కాగా, సంక్రాంతి పండుగ వేళ తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురవనున్నట్లు తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. తెలంగాణలో బుధవారం (జనవరి 14) పలు జిల్లాల్లో ఆకస్మికంగా వాతావరణం మారిపోయింది. దీంతో హైదరాబాద్‌లో బుధవారం రాత్రి పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిశాయి.

**ఈ జిల్లాలో వర్షాలు..!**

బుధవారం సాయంత్రం సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. ఇప్పటికే ఈ జిల్లాల్లో ఆకాశం మేఘాలతో కమ్మేసిందని వెల్లడించారు. అంతేకాకుండా పశ్చిమ తెలంగాణ జిల్లాలు.. మరీముఖ్యంగా కర్ణాటకలోకి బీదర్ కు దగ్గరగల ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వెదర్ మ్యాన్ చెబుతున్నారు. దాని ప్రకారం.. జహీరాబాద్, నారాయణఖేడ్ వంటి ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. 2026లో తొలకరి

**వర్షం కురిసింది..**

మరోవైపు 2026లో తొలకరి వర్షం కురిసింది. తెలంగాణ వెదర్ మ్యాన్ చెప్పిన వివరాల ప్రకారం.. 65 రోజుల పొడి వాతావరణం తర్వాత.. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో తొలకరి జల్లు కురిసింది. అయితే తేలికపాటి వర్షాల తర్వాత.. జనవరి 15 నుంచి తెలంగాణలో సాధారణ వాతావరణం నెలకొంటుందని చెప్పారు. ఇక రాత్రి ఉష్ణోగ్రతలు 13 - 14 డిగ్రీ సెంటగ్రేడ్‌కు పడిపోతాయని తెలిపారు. రోజులో 29 - 31 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద ఉష్ణోగ్రత ఉంటుందని తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. కాగా, ఇప్పటికే వికారాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసినట్లు తెలుస్తోంది. అకాల వర్షం కారణంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయి.. కనిష్ట ఉష్ణోగ్రతల నుంచి ప్రజలకు ఉపశమనం లభించినప్పటికీ.. కోతకు వచ్చిన పంటల విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. కాగా, తెలంగాణలో 2025లో వర్షాలు సమృద్ధిగా పడ్డాయి. 2025 జూన్ ప్రారంభంలో వరుణుడు మెుహం చాటేసినా.. ఆ తర్వాత కుండపోత వర్షాలు కురిశాయి. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జోరు వానలు తెలంగాణను ముంచెత్తాయి. దీంతో జలాశయాలు, కుంటలు, చెరువులు నిండాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.

# మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసు..



మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసు నమోదైంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు ఫైల్ చేశారు. కాగా, జీహెచ్ఎంసీ పునర్విభజనపై మాట్లాడిన తలసాని.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తలసాని తన వ్యాఖ్యలను ఇప్పటికే వెనక్కి తీసుకున్నారు. మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్□పై కేసు నమోదు అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత తలసాని వ్యాఖ్యలు చేశారని.. కాంగ్రెస్ నేత రవి కిరణ్ ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్□లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మాజీ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. ఇదే కాకుండా మహంకాళి పోలీస్ స్టేషన్‌లో కూడా కేసు నమోదైనట్లు సమాచారం. సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ ఆదేశాలతో ఆ పార్టీ నాయకులు మహంకాళి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లుతెలుస్తోంది.

**ఇదీ వివాదం..**

జీహెచ్ఎంసీ పునర్విభజనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మహానగర పరిధిని ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించింది. అంతేకాకుండా డివిజన్ల సంఖ్యను పెంచాలని నిర్ణయం తీసుకుంది. కాగా, ఇటీవల సికింద్రాబాద్□లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్.. డివిజన్ల పునర్విభజనపై మాట్లాడారు. అయితే ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు అధికార పక్షం ఆరోపణలు చేస్తోంది. డివిజన్ల పునర్విభజన పేరుతో సికింద్రాబాద్‌ను ముక్కలు చేయాలని చూస్తే.. నిన్ను ముక్కలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తలసాని అన్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాగా, ఆ కార్యక్రమంలో తలసాని శ్రీనివాస యాదవ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బేషరతుగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అంతేకాకుండా ఆయన రేవంత్ రెడ్డి పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తలసానిపై పలువురు కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**'ఏదో కోపంలో అన్నాను..'**

కాగా, తన మాటల వల్ల చెలరేగిన కాంట్రవర్సీపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆవేశంలో అలా మాట్లాడానని.. ఇలాంటి సమయాల్లో కొన్ని మాటలు దొర్లుతాయని అన్నారు. అంతేగానీ తనకు అందులో ఎలాంటి తప్పుడు ఉద్దేశం లేదని వివరణ ఇచ్చారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తులను తాను గౌరవిస్తానని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. అయితే సికింద్రాబాద్ ప్రాంతం తమ ఎమోషన్ అని చెప్పిన తలసాని.. ఈ ప్రాంతాలన్నీ మల్కాజ్‌గిరిలో కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో కొత్త సర్పంచ్‌లకు ట్రైనింగ్.. 24 అంశాలపై పాఠాలు..!



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన కొత్త సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఐదు రోజుల పాటు జిల్లా కేంద్రాల్లో జరిగే ఈ ట్రైనింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీరాజ్ చట్టం, పాలనపై కొత్త సర్పంచ్‌లకు అవగాహన కల్పిస్తారు. జనవరి 19 నుంచి ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది. వీరికి ట్రైనింగ్ ఇచ్చేందుకు రిసోర్సు పర్సన్లను ఇప్పటికే సెలెక్ట్ చేసింది ప్రభుత్వం. గతేడాది ఏడాది డిసెంబర్‌లో తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు గాను.. కాంగ్రెస్ 7,010 స్థానాల్లో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. ఇక బీఆర్ఎస్ మద్దతుదారులు మొత్తం 3,502 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ 688 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూతన గ్రామ పంచాయతీల పాలవర్గాలకు ఐదు రోజుల పాట జిల్లా కేంద్రాల్లో ట్రైనింగ్ ఇచ్చేల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు జనవరి 19 నుంచి ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఈ మేరకు జిల్లా కేంద్రాల్లో 5 రోజుల పాటు గ్రామ పాలన, పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కల్పించనున్నారు. 100 మందికి ఒక బ్యాచ్ చొప్పున విభజించి 5 విడతలుగా ఈ ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అంతేకాకుండా పంచాయతీ పాలనలోని వ్యవస్థలు, గ్రామ పంచాయతీల అధికారాలు.. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు వంటి 24 అంశాలకు సంబంధించిన అంశాలపై కొత్త సర్పంచ్‌లకు అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా పల్లె పాలనలో కీలకమైన గ్రామసభలు పంచాయతీ ఎలా నిర్వహించాలి అనే విషయాలపై పాఠాలు చెబుతారు. కాగా, జనన, మరణాల నమోదు చేయడం, ప్రజారోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణపై తరగతులు నిర్వహిస్తారు. వీటితో పాటు గ్రామ పాలనకు సంబంధించి అన్ని విషయాలను కొత్త పాలకవర్గాలకు వివరిస్తారు. కొత్త సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీవోలతో పాటు.. రిటైర్డ్ ఎంపీడీవోలను రిసోర్సు పర్సన్లుగా సెలెక్ట్ చేశారు. వారికి హైదరాబాద్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థ(ఐఆర్‌డీ)లో ఇటీవల ట్రైనింగ్ ఇచ్చారు. తర్వాత వీరంతా జిల్లాల్లో సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వనున్నారు. సర్పంచ్‌ల ట్రైనింగ్ పూర్తయ్యాక ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు.. డివిజన్, మండల కేంద్రాల్లో ట్రైనింగ్ ఇస్తారు. ఇదిలా ఉండగా, తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు తీపికబురు అందింది. ఈ మేరకు పల్లెలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగిసి.. కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో.. నిధుల విడుదలకు ఉన్న ఆటంకాలన్నీ తొలగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద రావాల్సిన రూ. 2,500 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ఈ నెలాఖరులోపు రూ. 1,000 కోట్లు.. ఫిబ్రవరిలో మరో రూ. 1,500 కోట్లు విడుదల చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం.. రైతులకు లక్షల్లో రాయితీలు..




సాంప్రదాయ పంటల కంటే ఉద్యాన పంటల సాగు లాభసాటి అని, రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందని ఉద్యానశాఖ అధికారులు సూచిస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం భారీగా రాయితీలు కల్పిస్తోంది. ముఖ్యంగా సూక్ష్మ సేద్యంపై ఎస్సీ, ఎస్టీలకు 100%, బీసీలకు 90% సబ్సిడీ అందుతోంది. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పొందే ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సాంప్రదాయ పంటలైన వరి, పత్తి, సోయా వంటి వాటితో పోలిస్తే ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా రైతులు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని ఉద్యానశాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల వల్ల కలిగే నష్టాలను అధిగమించడానికి పండ్లు, కూరగాయల సాగు ఉత్తమ మార్గమని వివరిస్తున్నారు. రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా భారీగా రాయితీలను కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అంటున్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పొందేందుకు వీలుగా సూక్ష్మ సేద్య పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. బిందు, తుంపర సేద్యం పరికరాల కొనుగోలుపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం మేర రాయితీ కల్పిస్తున్నారు. నీటి ఎద్దడిని తట్టుకోవడానికి సేద్యపు కుంటల నిర్మాణానికి ఎకరానికి రూ. 8 వేల వరకు సబ్సిడీ అందిస్తుంది. రాష్ట్రీయ ఉద్యాన మిషన్ పథకం ద్వారా మామిడి, జామ, నిమ్మ, ఆయిల్‌పామ్ వంటి పండ్ల తోటలను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందుతున్నాయి. పూల తోటల సాగులో ప్లాస్టిక్ మల్చింగ్‌ను ప్రోత్సహించడానికి రాయితీలు ఇస్తున్నారు. అలాగే, కూరగాయల సాగును తక్కువ పెట్టుబడితో లాభసాటిగా మార్చేందుకు రైతులకు నాణ్యమైన హైబ్రిడ్ నారును రాయితీపై సరఫరా చేస్తున్నారు. తీగజాతి కూరగాయల సాగును విస్తరించేందుకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద ప్రభుత్వం ప్రత్యేక చేయూతనిస్తోంది. పందిళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50 శాతం సబ్సిడీగా అందిస్తోంది. ఒక హెక్టారు (సుమారు 2.50 ఎకరాలు) పరిధిలో పందిళ్లు నిర్మించుకునే రైతుకు గరిష్ఠంగా రూ. 1 లక్ష వరకు రాయితీ లభిస్తుంది. దీనివల్ల తీగజాతి కూరగాయల నాణ్యత పెరిగి రైతులకు మంచి ధర లభిస్తుంది. పొలం గట్ల మీద వెదురు నాటడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందేలా రాష్ట్ర వెదురు మిషన్ కృషి చేస్తోంది. దీని కింద వెదురు మొక్కలను 50 శాతం రాయితీపై అందిస్తున్నారు. ఎకరానికి గరిష్ఠంగా 130 మొక్కల వరకు ఈ సబ్సిడీ పొందే అవకాశం ఉంది. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత డివిజన్ కార్యాలయాలను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని అంటున్నారు.

# 600కు పైగా వీధి కుక్కల ఉసురు తీశారు.. ఈ పాపం ఎవరిది?




దేశవ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో.. మనుషులతో వాటికి జరుగుతున్న సంఘర్షణపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు అత్యుత్సాహంతో మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లాలో ఇలాంటి ఘటన జరిగింది. కొత్తగా ఎన్నికైన పలు గ్రామా సర్పంచ్‌సు.. 600కు పైగా వీధి కుక్కలకు విషమిచ్చి చంపేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై జంతు హక్కుల కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పోలీసులు . వీధి కుక్కల సంఖ్య పెరుగుదల, వాటితో మనుషులకు జరుగుతున్న సంఘర్షణపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ విషయమై సుప్రీం కోర్టులో కూడా విచారణ నడుస్తోంది. అయితే వీధి కుక్కల నియంత్రణ శాస్త్రీయ పద్ధతుల్లోనే చేపట్టాలి. కానీ కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. మూగజీవాల ఉసురుతీస్తున్నారు. పాశవిక పద్ధతుల్లో వాటి ప్రాణాలు తీస్తున్నారు. 2025 డిసెంబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాలోని ఓ గ్రామంలో 250కు పైగా వీధి కుక్కలకు విషం ఇచ్చి చంపేశారు. ఈ ఘటన మరువక ముందే.. తెలంగాణలో మరో దారుణం జరిగింది. కామారెడ్డి జిల్లాలో కొన్ని గ్రామాల పరిధిలో 600లకు పైగా వీధి కుక్కలను చంపిన ఘటన కలకలం రేపింది.

**ఈ పాపం ఎవరిది?**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో 600కు పైగా వీధి కుక్కలు మృత్యువాత పడ్డాయి. పాల్వంచ మండల కేంద్రంతో పాటు ఫరీద్‌పేట, బండరామేశ్వర్‌పల్లి, భవానీపేట, వాడి గ్రామాల్లో కుక్కలను చంపేశారు. అయితే ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు అత్యుత్సాహంతో మానవత్వం మరిచి.. విషంతో వీధి కుక్కలను చంపేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం తెలిసి జంతు ప్రేమికులు, జంతు హక్కుల కార్యకర్తలు భగ్గుమన్నారు. ఒకేసారి భారీ సంఖ్యలో కుక్కలు మృతి చెందడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్ట్రే యానిమల్ ఫౌండేషన్ ప్రతినిధులు ఐదు గ్రామాల్లో విచారణ జరిపినట్లు.. కుక్కలను చంపింది నిజమేనని నిర్ధారించుకున్నట్లు తెలిసింది. అనంతరం ఆధారాలతో మాచారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జంతు హక్కుల సంస్థ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు . ఈ క్రమంలో చంపేసిన కుక్కలను గ్రామ శివారుల్లో పాతిపెట్టారనే సమాచారంతో పోలీసులు, పశువైద్యాధికారులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం వాటి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. అయితే ఈ దారుణ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జంతు హక్కుల కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

**ఇలా చేస్తే జైలుకే..**

వీధి కుక్కల నియంత్రణ కోసం.. జంతు సంరక్షణ చట్టాల ప్రకారం సంతానోత్పత్తి నియంత్రణ (యానిమల్ బర్త్ కంట్రోల్) వంటి శాస్త్రీయ పద్ధతులను పాటించాలి. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను మాత్రమే పాటించాలి. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, టీకాలు వేయించాలి. అంతేగానీ వాటిని నిర్దాక్షిణ్యంగా చంపకూడదు. సుప్రీం కోర్టు కూడా పలు సందర్భాల్లో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. వీధి జంతువులను చంపడం అనేది క్రిమినల్ నేరం. అందుకు 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా పడే అవకాశం ఉంది.




# కింగ్ కోహ్లికి నెంబర్ 1 కిరీటం..



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నాలుగేళ్ల తర్వాత ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానాన్ని తిరిగి దక్కించుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మను వెనక్కి నెట్టి కోహ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ రెండో స్థానానికి, రోహిత్ శర్మ మూడో స్థానానికి పడిపోయాడు. సౌతాఫ్రికా సిరీస్‌లో వరుస సెంచరీలతో కోహ్లీ వన్డేల్లో మళ్లీ పుంజుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ పదో స్థానంలో ఉండగా, కేఎల్ రాహుల్ 11లో ఉన్నాడు. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నెంబర్ వన్ కిరీటాన్ని అందుకున్నాడు. వరుస సెంచరీలు, హాఫ్ సెంచరీలతో సత్తా చాటుతున్న విరాట్ కోహ్లీ నాలుగేళ్ల గ్యాప్ తర్వాత ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ స్థానాన్ని తిరిగి దక్కించుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మను వెనక్కి నెట్టి కోహ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ రెండో స్థానానికి దూసుకొచ్చాడు. దీంతో రోహిత్ శర్మ మూడో స్థానానికి పడిపోయాడు. 2021 జూలై తర్వాత కోహ్లీ మళ్లీ వన్డేల్లో నెంబర్ వన్ కావడం ఇదే తొలిసారి. గత కొన్ని నెలలుగా కోహ్లీ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. గత అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండు సున్నాలకే ఔట్ అయిన కోహ్లీ, ఆ తర్వాత తన ఆటను పూర్తిగా మార్చుకున్నాడు. సిడ్నీలో అజేయంగా చేసిన 74 పరుగులతో ఫామ్‌లోకి తిరిగి వచ్చిన కోహ్లీ, దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో 135, 102, 65 నాటౌట్ స్కోర్లతో అదరగొట్టాడు. తాజాగా వడోదరలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో 93 పరుగుల ఇన్నింగ్స్‌తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతోనే కోహ్లీ మళ్లీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ప్రస్తుతం టాప్‌లో ఉన్న కోహ్లీ, డారిల్ మిచెల్, రోహిత్ శర్మ ముగ్గురి మధ్య కేవలం 10 రేటింగ్ పాయింట్ల తేడా మాత్రమే ఉండటంతో అగ్రస్థానం కోసం పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఇతర భారత ఆటగాళ్లలో కేఎల్ రాహుల్ ఒక స్థానం ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ ఓపెనర్ డెవన్ కాన్వే మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 29వ స్థానానికి చేరాడు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మొహమ్మద్ సిరాజ్ ఐదు స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో నిలిచాడు. కివీస్ పేసర్ కైల్ జేమీసన్ 27 స్థానాలు మెరుగుపర్చుకుని 69వ స్థానానికి చేరాడు. తాజా టాప్ 10 వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్ ఇవే.. విరాట్ కోహ్లీ (భారత్) – 785, డారిల్ మిచెల్ (న్యూజిలాండ్) – 784, రోహిత్ శర్మ (భారత్) – 775, ఇబ్రహీం జద్రాన్ (ఆఫ్ఘనిస్తాన్) – 764, శుభ్‌మన్ గిల్ (భారత్) – 725, బాబర్ ఆజమ్ (పాకిస్తాన్) – 722, హ్యారీ టెక్టర్ (ఐర్లాండ్) – 708, షై హోప్ (వెస్టిండీస్) – 701, చరిత్ అసలంక (శ్రీలంక) – 690, శ్రేయస్ అయ్యర్ (భారత్) – 682.

# రాజ్‌కోట్‌లో తడబడిన భారత్ టాప్ ఆర్డర్..



రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న భారత్ – న్యూజిలాండ్ రెండో వన్డేలో టీమిండియా 284 పరుగులు చేసింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ ఆరంభంలో ఆధిపత్యం ప్రదర్శించింది. రోహిత్ 24, కోహ్లి 23, శ్రేయస్ అయ్యర్ 8 పరుగులకే అవుటయ్యారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు కేఎల్ రాహుల్ నిలకడగా ఆడుతూ సెంచరీ పూర్తి చేసుకుని స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. భారత్ – న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా టాప్ ఆర్డర్ విఫలమయింది. లెజెండ్రీ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తక్కువ పరుగులకే అవుటవ్వడం.. శ్రేయస్ అయ్యర్ అనవసరంగా వికెట్ కోల్పోయాడు. కెప్టెన్ శుభమన్ గిల్ హాఫ్ సెంచరీ, కేఎల్ రాహుల్ సెంచరీతో రాణించడంతో రాజ్‌కోట్‌లో టీమిండియా 284 పరుగులు చేయగలిగింది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మైకేల్ బ్రేస్‌వెల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. డ్యూ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ఛేజింగ్ తీసుకున్నట్లు బ్రేస్‌వెల్ తెలిపాడు. అయితే, రాజ్‌కోట్ పిచ్‌పై తాము ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని అనుకున్నట్లు శుభ్‌మన్ గిల్ టాస్ తర్వాత పేర్కొన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లు అద్భుత ఆరంభం ఇచ్చారు. తొలి ఓవర్ మేడిన్ కావడం, ఆ వెంటనే పవర్ ప్లేలో కూడా ఎక్కువ పరుగుల రాకుండా కట్టడి చేయడంతో కొంత సక్సెస్ అయ్యారు. అయితే వరుస బౌండరీలు బాదిన రోహిత్ శర్మ 38 బంతుల్లో 24 పరుగులు చేసి క్రిస్టియన్ క్లార్క్ బౌలింగ్‌లో వికెట్ కోల్పోయాడు. 53 బంతుల్లో 56 పరుగులు చేసిన గిల్‌ను జెమీసన్ అవుట్ చేశాడు. శ్రేయస్ అయ్యర్ 17 బంతుల్లో 8 పరుగులు చేసి వికెట్ కోల్పోగా.. ఆ తర్వాత సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లి అనవసర షాట్‌కు ప్రయత్నించి 29 బంతుల్లో 23 పరుగులు చేసి అవుటయ్యాడు. రోహిత్, అయ్యర్, కోహ్లిని ముగ్గుర్ని క్రిస్టియన్ క్లార్క్ పెవిలియన్‌కు పంపించడం విశేషం. 118 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన జట్టును కేఎల్ రాహుల్ ఆదుకున్నాడు. రవీంద్ర జడేజాతో కలిసి ఐదో వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 44 బంతులు ఆడిన రవీంద్ర జడేజా 27 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. నితీష్ కుమార్ రెడ్డి – కేఎల్ రాహుల్ ఆరో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 21 బంతుల్లో 20 పరుగులు చేసిన నితీష్ కుమార్ రెడ్డి సిక్స్‌కు ప్రయత్నించి బౌండరీ లైన్ వద్ద దొరికిపోయాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా కేఎల్ రాహుల్ మాత్రం ఒంటరి పోరాటం చేసి సెంచరీ సాధించాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన కేఎల్ రాహుల్ స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. అనవసర షాట్లకు యత్నించకుండా వీలు కుదిరినప్పుడల్లా బౌండరీలు బాదుతూ జట్టుకు భారీ స్కోర్ అందించాడు. కేఎల్ రాహుల్ 92 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్‌తో 112 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి న్యూజిలాండ్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్ 3 వికెట్లు తీయగా.. జెమీసన్, ఫోక్స్, లెనాక్స్, బ్రేస్‌వెల్ తలో వికెట్ దక్కించుకున్నారు.

# టీమిండియాకు విలన్‌గా డారెల్ మిచెల్..




భారత్ – న్యూజిలాండ్ మధ్య రాజ్‌కోట్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమిపాలయింది. టాస్ ఓడిన శుభ్‌మన్ గిల్ సేన మ్యాచ్‌ను కూడా ఓడిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో కేఎల్ రాహుల్ సెంచరీ సాయంతో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. న్యూజిలాండ్ జట్టు మిచెల్ సెంచరీ చేయడంతో 47.3 ఓవర్లలోనే ఈ లక్ష్యాన్ని ఛేదించి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ – న్యూజిలాండ్ మధ్య జరిగిన రెండో వన్డేలో కివీస్ విజయం సాధించింది. టీమిండియా అంటేనే చెలరేగి ఆడే డారెల్ మిచెల్ మరోసారి రెచ్చిపోయి ఆడాడు. రాజ్‌కోట్ వన్డేలో సెంచరీ చేసి భారత్‌కు ఓటమిని మిగిల్చాడు. ఆరంభం నుంచి పట్టు సాధించిన న్యూజిలాండ్‌కు టాప్ ఆర్డర్ బ్యాటర్లు విల్ యంగ్, డారెల్ మిచెల్ అద్భుత భాగస్వామ్యం అందించి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్ 1 – 1తో సమం అయింది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన వన్డేలో టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ ఒక్కడే సెంచరీతో రాణించడం.. రోహిత్, విరాట్ కోహ్లి తక్కువ పరుగులకే అవుటవ్వడంతో భారత్ భారీ స్కోర్ చేయలేకపోయింది. భారత్ నిర్దేశించిన 285 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా.. టాప్ ఆర్డర్ బ్యాటర్లు విల్ యంగ్, డారెల్ మిచెల్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. డెవాన్ కాన్వే 21 బంతుల్లో 16 పరుగులు చేయగా, హెన్రీ నికోలస్ 10 పరుగులు చేసి అవుటయ్యారు. 46 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినప్పటికీ విల్ యంగ్ – డారెల్ మిచెల్ 162 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. విల్ యంగ్ 98 బంతులు ఆడి 7 ఫోర్లతో 87 పరుగులు చేశాడు. సెంచరీకి అతి చేరువగా ఉన్న సమయంలో అనవసర షాట్లకు ప్రయత్నించి చేజేతులారా వికెట్ కోల్పోయాడు. యంగ్ తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ దూకుడుగా ఆడి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. అదే సమయంలో డారెల్ మిచెల్ కూడా స్పీడు పెంచి పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే మిచెల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. యంగ్ అవుటైన తర్వాత గ్లెన్ ఫిలిప్స్ – మిచెల్ కలిసి వికెట్ పడకుండా 78 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ని ముగించారు. డారెల్ మిచెల్ 117 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 131 పరుగులు చేయగా, గ్లెన్ ఫిలిప్స్ 25 బంతుల్లో రెండు ఫోర్లు, 1 సిక్సర్‌తో 32 పరుగులు చేశాడు. దాంతో న్యూజిలాండ్ 47.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో భారత్ గెలవగా, రెండో వన్డేలో న్యూజిలాండ్ విజయం సాధించింది. ఇండోర్ వేదికగా జనవరి 18న జరిగే మూడో వన్డే కీలకం కానుంది.

# ఆయుష్ బడోనీ సెలెక్షన్‌పై విమర్శలు..



వాషింగ్టన్ సుందర్ గాయంతో ఆయుష్ బడోనీకి ఛాన్స్ రావడంపై విమర్శలు వచ్చినా, టీమ్ అవసరాల కోసమే ఈ ఎంపిక అని కోచ్ సితాంశు కోటక్ వివరించాడు. ఆరో బౌలింగ్ ఆప్షన్ అవసరమని, బడోనీ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేయగలడని, భారత్ – ఏ, ఐపీఎల్‌లోనూ రాణించాడని తెలిపాడు. జట్టు అవసరాల కోసమే ఈ లైక్ – టు – లైక్ రీప్లేస్‌మెంట్ అని స్పష్టం చేశాడు. నితీష్ ఉండటంతో బడోనీ బెంచ్‌కే పరిమితం అవ్వాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి వన్డేలో గాయపడిన వాషింగ్టన్ సుందర్ స్థానంలో అనూహ్యంగా ఆయుష్ బడోనీకి బీసీసీఐ ఛాన్స్ ఇచ్చింది. అయితే దీనిపై చాలా విమర్శలే వచ్చాయి. రెండో వన్డేకు ముందు జరిగిన ప్రెస్‌మీట్‌లో టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్, బడోని ఎంపిక వెనక ఉన్న కారణాలను వివరించాడు. వాషింగ్టన్ సుందర్ లాంటి ఆల్‌రౌండర్ గాయపడితే, అతని స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేయగలగాలని కోటక్ స్పష్టం చేశాడు. “వాషింగ్టన్ లాంటి ఆటగాడు జట్టులో లేకపోతే కేవలం ఐదుగురు బౌలర్లతో ఆడటం ప్రమాదకరం. మ్యాచ్ మధ్యలో ఎవరికైనా గాయం అయితే మిగతా ఓవర్లు ఎవరు వేస్తారు? అందుకే ఆరో బౌలింగ్ ఆప్షన్ చాలా అవసరం. ఆయుష్ బడోని బ్యాటింగ్‌తో పాటు అవసరమైనప్పుడు నాలుగు లేదా ఐదు ఓవర్లు వేయగలడు,“ అని కోటక్ తెలిపాడు. బడోని భారత్-ఏ తరపున లభించిన అవకాశాల్లో మంచి ప్రదర్శన చేశాడని, ఐపీఎల్‌లోనూ నిలకడగా రాణించాడని కోటక్ పేర్కొన్నాడు. “సెలెక్టర్లు జట్టును ఎంపిక చేస్తారు. కానీ సాధారణంగా చూస్తే వాషింగ్టన్ అవుట్ అయితే అతని తరహా ఆటగాడినే తీసుకోవాలి. ఆయుష్‌కు వైట్‌బాల్ క్రికెట్‌లో మంచి అనుభవం ఉంది. అతను బ్యాట్‌తో పాటు బౌలింగ్ చేయగలడు“ అని అన్నాడు. ఇప్పటి వరకు 27 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడిన బడోని 693 పరుగులు సాధించాడు. అతని సగటు 36.47 కాగా, స్ట్రయిక్‌రేట్ 93కి పైగా ఉంది. ఒక శతకం, ఐదు అర్ధశతకాలు అతని ఖాతాలో ఉన్నాయి. బౌలింగ్‌లో 18 వికెట్లు పడగొట్టి 29.72 సగటుతో మంచి ఆల్‌రౌండ్ గణాంకాలు నమోదు చేశాడు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడుతున్న బడోని, ఇప్పటి వరకు 56 మ్యాచ్‌లు ఆడి 963 పరుగులు చేశాడు. అతని స్ట్రయిక్‌రేట్ 138.56 కాగా, ఆరు అర్ధశతకాలు ఉన్నాయి. మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా జట్టుకు కీలకంగా మారాడు. వాషింగ్టన్ సుందర్‌కు లైక్-టు-లైక్ రీప్లేస్‌మెంట్‌గా ఆయుష్ బడోనిని ఎంపిక చేయడం పూర్తిగా జట్టు అవసరాల కోసమేనని టీమిండియా స్పష్టం చేసింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ ఆప్షన్ ఉండటం వల్లే బడోనికి అవకాశం దక్కిందని కోచ్ కోటక్ వ్యాఖ్యలు చేశాడు.






# వరుసగా ఆరు 100 కోట్ల సినిమాలతో అనిల్ రావిపూడి రికార్డ్! ...



మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి ఫ్యామిలీ ఆడియన్స్ ను అనూహ్య స్పందన లభిస్తోంది. కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా □100 కోట్ల క్లబ్ లో చేరింది. ఈ సినిమాతో దర్శకుడు అనిల్ రావిపూడి మరో అరుదైన ఘనత సాధించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి ఫ్యామిలీ ఆడియన్స్ ను అనూహ్య స్పందన లభిస్తోంది. కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా □100 కోట్ల క్లబ్ లో చేరింది. ఈ సినిమాతో దర్శకుడు అనిల్ రావిపూడి మరో అరుదైన ఘనత సాధించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారుసంక్రాంతి బరిలో దిగితే ఎలా ఉంటుందో ' మన శంకర వరప్రసాద్ గారు ' సినిమా మరోసారి బాక్సాఫీస్ కి చూపిస్తోంది. ఫెస్టివల్ సీజన్ లో మెగాస్టార్ మూవీకి హిట్ టాక్ వస్తే, కలెక్షన్స్ ఏ రేంజ్ లో ఉంటాయనేది చాటిచెబుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ లో చిరు సినిమాకి ఎలాంటి క్రేజ్ ఉంటుందనేది ఈ జనరేషన్ యూత్ కి తెలియజేస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు హీరో హీరోగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా.. భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. తాజాగా రెండు రోజుల కలెక్షన్స్ వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ముందు రోజు రాత్రే ప్రీమియర్ షోలు పడ్డాయి. ప్రీమియర్స్ నుంచి హిట్ టాక్ తెచ్చుకున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్.. బాక్సాఫీస్ దగ్గర అదరగొడుతోంది. ఫస్ట్ డే రూ.84 కోట్ల కలెక్షన్స్ తో రెండు రోజుల్లోనే సెంచరీ కొట్టింది. 2 రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ.120 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. కలెక్షన్స్ పోస్టర్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు.. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో వరుసగా 9 విజయాలు అందుకున్న దర్శకుడిగా అనిల్ రావిపూడి నిలిచారు. అంతేకాదు బ్యాక్ టూ బ్యాక్ ఆరు □100 కోట్లకు పైగా వసూలు చేసిన సినిమాలున్న డైరెక్టర్ గా అరుదైన ఘనత వహించారు. అది కూడా పాన్ ఇండియా చిత్రాలతో కాకుండా కేవలం తెలుగు చిత్రాలతోనే ఈ ఫీట్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా అనిల్ ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "అందరికి భోగి శుభాకాంక్షలు. ఈరోజు నుండి అసలు పండగ మొదలు. వరుసగా ఆరవ □100 కోట్లకు పైగా వసూలు చేసిన చిత్రం, అది కూడా ఈసారి కేవలం 2 రోజుల్లోనే ఆ కలెక్షన్స్ అందుకుంది. ఈ ప్రేమ కంటే మరేదీ ఇంత ప్రత్యేకంగా అనిపించదు. ఈ సంక్రాంతిని నా హృదయానికి ఇంత దగ్గరగా చేసినందుకు ప్రేక్షకులందరికీ నేను ఎప్పటికీ కృతజ్ఞుడను" అనిల్ పేర్కొన్నారు.'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో చిరంజీవికి జోడీగా నయనతార నటించింది. విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించారు. భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూర్చగా.. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ నిర్వహించారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా, తమ్మిరాజు ఎడిటర్ గా వర్క్ చేశారు. ఈ చిత్రం రూ.400 – 500 కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు.

# 'అనగనగా ఒక రాజు' మరో 'జాతిరత్నాలు' అవుతుందా?




నవీన్ పోలిశెట్టి హీరోగా నటించిన 'అనగనగా ఒక రాజు' చిత్రం సంక్రాంతి కానుకగా ఈరోజు థియేటర్లలో విడుదలైంది. ప్రీమియర్ల టాక్ ప్రకారం, నవీన్ తన కామెడీతో ప్రేక్షకులను బాగా అలరించాడని అంటున్నారు. కథ కంటే కామెడీకే ప్రాధాన్యత ఇస్తూ తీసిన ఈ సినిమా, ఫస్ట్ హాఫ్ లో నవ్వులు పూయించిందని, పండగ సినిమాగా ఆకట్టుకుందని ట్విట్టర్ రివ్యూలు చెబుతున్నాయి.నవీన్ పోలిశెట్టి హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'అనగనగా ఒక రాజు'. మారి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై రూపొందిన ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 14న థియేటర్లలో విడుదలైంది. ముందుగా యూఎస్ఏలో ప్రీమియర్లు అడ్డాయి. మరి సినిమా టాక్ ఏంటి? నవీన్ పోలిశెట్టి నవ్వించాడా? జాతిరత్నం ఖాతాలో మరో హిట్టు పడిందా లేదా? అనేది ట్విట్టర్ రివ్యూలో తెలుసుకుందాం.'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' వంటి సూపర్ హిట్ తర్వాత నవీన్ పోలిశెట్టి నుంచి వచ్చిన సినిమా 'అనగనగా ఒక రాజు'. ప్రమోషనల్ కంటెంట్ తో, ప్రమోషన్స్ తో జనాల దృష్టిని ఆకర్షించింది. ట్రైలర్ వచ్చిన తరువాత, ఇది పండగ సినిమా, పండగకి నవ్వించడానికి తీసిన సినిమా అని క్లారిటీ వచ్చింది. ఇప్పుడు ప్రీమియర్స్ టాక్ కూడా అదే చెబుతోంది. ఎప్పటిలాగే నవీన్ తన కామెడీతో నవ్వులు పూయించాడని అంటున్నారు. కథ కంటే కామెడీకే ప్రాధాన్యత ఇస్తూ తీసిన సినిమా ఇదని చెబుతున్నారు. "అనగనగా ఒక రాజు' ఫస్ట్ హాఫ్ పర్వాలేదు. ఇప్పటివరకు ఒక సాధారణ కథాంశంతో కూడిన టిపికల్ ఫెస్టివల్ సినిమాలకు ఉండే తరహా సెటప్ ఇది. అక్కడక్కడా కొన్ని తడబాట్లు ఉన్నప్పటికీ, నవీన్ తన కామెడీ టైమింగ్, వన్ లైనర్లతో సినిమాను ముందుకు నడిపించాడు. కొన్ని ఫన్నీ సన్నివేశాలు బాగా పండాయి. సినిమా చాలా వరకు వినోదాత్మకంగా సాగింది" అని ఓ నెటిజన్ ట్వీట్ పెట్టాడు. "ఈ సంక్రాంతి రాజు గారిదే. స్క్రీన్ మీద పండగ హడావిడి, నవీన్ పోలిశెట్టి వైబ్ కనిపిస్తోంది. మీనాక్షి చౌదరీ అందంగా ఉంది. సరైన కామెడీ ట్రాక్‌లు.. ఆర్గానిక్ కామెడీ ప్రేక్షకులకు ఫుల్ గా కనెక్ట్ అవుతాయి. సినిమా బ్లాక్ బస్టర్" అని ఇంకో నెటిజన్ తన రివ్యూ ఇచ్చాడు. "ఒకటే మాట చెప్తా.. సినిమా కుమ్మేసింది. ఫస్టాఫ్ హిలేరియస్ గా ఉంది. నవీన్ వన్ లైనర్స్ బాగా వర్కౌట్ అయ్యాయి. సంక్రాంతికి విడుదలైన ఇతర సినిమాలతో పోలిస్తే, ఇది నిస్సందేహంగా బెస్ట్ ఫస్టాఫ్. స్క్రీన్‌పై భీమవరం బల్మా పాట బ్లాస్ట్ అయింది. లవ్ సీన్స్, పల్లెటూరి సన్నివేశాలు చాలా చక్కగా రాశారు" అని మరో నెటిజన్ పేర్కొన్నాడు. "చూడాల్సిన సినిమా. పెట్టిన ప్రతి పైసాకి 100 శాతం సంతృప్తి కలిగిస్తుంది. కంప్లీట్ ఫన్ ఎంటర్టైనర్. నాన్ స్టాప్ గా నవ్వుతూనే ఉంటారు. కామెడీ సినిమాలో నవీన్ పోలిశెట్టిని కొట్టేవాడు లేడు. సంక్రాంతి విన్నర్ అనగనగా ఒకరాజుకి అభినందనలు" అని పోస్టులు పెడుతున్నారు. ఓవరాల్ గా 'అనగనగా ఒక రాజు' సినిమాలో అక్కడక్కడా కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, ఇది వినోదాత్మకంగా సాగే ఒక సింపుల్ టైమ్‌పాస్ ఎంటర్‌టైనర్ అని అంటున్నారు. నవీన్ టైమింగ్, వన్-లైనర్లు, కొన్ని ఫన్ బ్లాక్స్ ఈ సినిమాకి కలిసొచ్చాయని తెలుస్తోంది. బలహీనమైన కథ, కామెడీ సీన్స్ రిపీట్ అవుతున్న కారణంగా ప్రీ-క్లైమాక్స్ సమయానికి సినిమా సాగదీసినట్లు అనిపిస్తుందని, అయితే క్లైమాక్స్‌ను పర్వాలేదనిపించేలా ముగించారని ట్విట్టర్ టాక్ ని బట్టి అర్థమవుతోంది. నవీన్ పోలిశెట్టి ఈ సినిమాను మొదటి నుండి చివరి వరకు తన భుజాలపై మోసాడని, అతన్ని స్క్రీన్ పై చూడటం కనువిందుగా ఉంటుందని, ఫెస్టివల్ సీజన్ లో ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చని ప్రీమియర్స్ రివ్యూలు చెబుతున్నాయి.

# జూమ్ కాల్‌లో బోరున ఏడ్చిన అనసూయ..



నటి అనసూయ భరద్వాజ్ ఇటీవల ఒక జూమ్ కాల్ ప్రెస్ మీట్‌లో కన్నీటి పర్యంతమయ్యారు. తనపై జరుగుతున్న వ్యక్తిగత విమర్శలు, ట్రోలింగ్ గురించి చెబుతూ బోరున విలపించారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివరణ ఇచ్చారు. తాను మనిషినేనని, భావోద్వేగాలకు లోనవ్వడంలో తనకు ఎలాంటి సిగ్గు లేదని స్పష్టం చేశారు. బలహీన క్షణాలను కొందరు క్యాష్ చేసుకోవాలని చూస్తున్నారని, ఎలక్ట్రానిక్ మీడియాలోని కొన్ని వర్గాలపై నమ్మకం క్రమంగా తగ్గుతున్నా న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని పేర్కొన్నారు. సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ రీసెంట్ గా ఓ జూమ్ కాల్ ప్రెస్ మీట్‌లో వెక్కి వెక్కి ఏడ్చారు. తన వ్యక్తిగత విషయాలే లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారని, చీర కట్టుకుని వచ్చినా కూడా నుదుటన సింధూరం ఏదంటూ ట్రోల్ చేసిన సందర్భాలు ఉన్నాయని కన్నీటి పర్యంతమయ్యారు. ఎంత స్ట్రాంగ్ గా ఉన్నా తానూ ఒక మనిషినేనని, ఓ మహిళనే అని ఎమోషనల్ అయ్యారు. ఈ వీడియో వైరల్ కావడంతో, దీనిపై అనసూయ స్పందించారు. ఒక మనిషిగా భావోద్వేగానికి లోనవ్వడంలో తనకు ఎలాంటి సిగ్గూ లేదని ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టారు. "నిన్న నేను జూమ్ కాల్ ద్వారా ఒక లైవ్ ప్రెస్‌మీట్‌లో కొందరితో మాట్లాడాను. ఆ సమయంలో నాకు లభించిన మద్దతు చూసి నేను ఉద్వేగానికి లోనయ్యాను. అదే సమయంలో కొంతకాలంగా నేను శారీరకంగా కాస్త అనారోగ్యంతో ఉండటంతో, ఆ బలహీన క్షణంలో నేను కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. నేను ఇప్పుడు పూర్తిగా బాగున్నానని క్లారిటీ ఇస్తున్నాను. మన స్వయంప్రతిపత్తికి మద్దతుగా గొంతు వినిపించినందుకు నేను.. లేదా ఏ స్త్రీ అయినా.. ఇలాంటి భయంకరమైన విషయాలను ఎదుర్కోవలసి రావడం సిగ్గుచేటు. అయితే బలమైన స్త్రీలు వెన్నుదన్నుగా ఉండటం వల్ల నాకు అపారమైన బలం, లోతైన సాధికారత పొందుతున్నట్లు భావిస్తున్నాను" "మనమందరం మనుషులమే. నేను మనిషిగా ఉండటానికి, భావోద్వేగానికి గురవ్వడానికి సిగ్గుపడను. నేను ఎల్లప్పుడూ బూడిద నుంచి లేచి అన్ని అడ్డంకులకు వ్యతిరేకంగా నిలబడతాను. ఒకరి బలహీన క్షణాలను క్యాష్ చేసుకోవడానికి ప్రయత్నించే వ్యక్తులు ఉండవచ్చు. అది వారు స్వభావాన్ని మాత్రమే ప్రతిబింబిస్తుంది.. నాకు వచ్చే ఇబ్బందేమీ లేదు"ఎలక్ట్రానిక్ మీడియాలోని కొన్ని వర్గాలపై నేను నమ్మకం కోల్పోయే దశలో ఉన్నప్పటికీ, నేను ఇప్పటికీ మన న్యాయ వ్యవస్థను నమ్ముతాను. క్లిక్‌బైట్ కథనాలు లేదా ఊహాగానాలకు దూరంగా ఉండాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. నిన్న జరిగిన ప్రెస్ మీట్‌లో నేను లేనప్పటికీ, ధైర్యంతో సంఘీభావంతో మాట్లాడిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. అదే నాకు నిజమైన అచీవ్ మెంట్. అందరం శాంతి, సానుభూతి, దయతో ఉందాం. సంక్రాంతి శుభాకాంక్షలు" అని అనసూయ తన పోస్టులో పేర్కొన్నారు. ఇటీవల నటుడు శివాజీ హీరోయిన్ల వస్త్రధారణపై వివాదాస్పద చేసిన వ్యాఖ్యలను అనసూయ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. అయితే శివాజీ మద్దతుదారులు ఆమెను సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారు. అప్పటి నుంచి తన వాయిస్ ని గట్టిగా వినిపిస్తున్న అనసూయ.. స్త్రీ హక్కుల గురించి నిర్వహించిన జూమ్ కాల్ చర్చలో పాల్గొన్నారు. తాను కూడా ప్రెస్‌మీట్‌లో నేరుగా పాల్గొనాలనుకున్నా కానీ, చర్చ పక్కదారి పడుతుందని ఇలా జూమ్ కాల్‌లో రావాల్సి వచ్చిందని అనసూయ అన్నారు. తన మాటలను కొందరు వక్రీకరించారని, పర్సనల్ గా టార్గెట్ చేస్తూ ట్రోలింగ్ చేశారని కన్నీళ్లు పెట్టుకున్నారు.

# ఎట్టకేలకు ఎల్లమ్మ అప్డేట్ ఇచ్చిన బలగం వేణు. ఇంతకీ హీరో ఎవరు?



'బలగం' వంటి క్లాసిక్ హిట్‌తో తెలుగు సినీ పరిశ్రమ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు వేణు యెల్దండి.. తన తదుపరి చిత్రం 'ఎల్లమ్మ' అప్‌డేట్‌తో సిద్ధమయ్యారు. చాన్నాళ్లుగా ఈ ప్రాజెక్ట్ గురించి వినిపిస్తున్న వార్తలకు ఎట్టకేలకు తెరదించుతూ, సంక్రాంతి కానుకగా గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అనే వర్కింగ్ టైటిల్ తో ప్రీ అనౌన్సమెంట్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. టాలీవుడ్ లో ఎన్నో నెలలుగా వార్తలో ఉన్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'. 'బలగం' వంటి బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత డైరెక్టర్ కమ్ యాక్టర్ వేణు యెల్దండి తలపెట్టిన చిత్రమిది. ఎప్పుడో సెట్స్ మీదకు వెళ్లాల్సిన ఈ సినిమా.. వివిధ కారణాలతో లేట్ అవుతూ వచ్చింది. ఈ గ్యాప్ లో వేణు కథ చాలామంది హీరో హీరోయిన్ల దగ్గర తిరిగింది. కానీ హీరో హీరోయిన్లుగా ఎవరు నటిస్తున్నారు? ఎప్పుడు షూటింగ్ స్టార్ట్ చేస్తారు? వంటి విషయాలపై క్లారిటీ లేకుండా పోయింది. అయితే ఎట్టకేలకు ఈ సినిమా అప్డేట్ వచ్చేసింది. 'బలగం' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు యెల్దండి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. తెలంగాణ పల్లెటూరి సంస్కృతిని, అనుబంధాలను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించారు. ఆ సినిమా కమర్షియల్ సక్సెస్‌తో పాటు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఎన్నో అవార్డులను కైవసం చేసుకుంది. దీంతో వేణు రెండో సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో 'ఎల్లమ్మ' అనే సినిమా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే మూడేళ్లు కావొస్తున్నా ఈ చిత్రం సెట్స్ మీదకు వెళ్లలేదు. ఈ క్రమంలో నటీనటుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపించాయి. వాటన్నిటికీ ఫుల్ స్టాప్ పడుతూ, తాజాగా దర్శకుడు వేణు అభిమానులకు తీపి కబురు అందించారు. సంక్రాంతి కానుకగా 'ఎల్లమ్మ' సినిమా గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు వేణు ఓ వీడియో ద్వారా తెలిపారు. దిల్ రాజు నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో చూఎజ61 అనే వర్కింగ్ టైటిల్ తో ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. "బలగం' నాకు ప్రేమ మార్గాన్ని చూపించింది.. మరోసారి మీ అందరినీ కలవడానికి అదే దారిలో నడుస్తున్నాను. జనవరి 15న కలుద్దాం. సంక్రాంతి శుభాకాంక్షలు" అని వేణు ఎక్స్ లో పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం 4.05 నిమిషాలకు గ్లింప్స్ రానుందని తెలిపారు. 'ఎల్లమ్మ' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. "బలగం' సినిమాని మీరందరూ ఎంతగానో ఆదరించారు.. ఆశీర్వదించారు. ఈ సినిమా నాకు ఎంతో ఇచ్చింది. జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందించారు. అందరికీ మరొక్కసారి థ్యాంక్యూ సో మచ్. నా రెండో సినిమా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో త్వరలోనే మొదలు కాబోతోంది. ఆ సినిమాకి సంబంధించిన వివరాలను ఒక గ్లింప్స్ ద్వారా చూపించాలని అనుకుంటున్నాను. సంక్రాంతికి ఆ గ్లింప్స్ మీ ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని కూడా ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని వేణు అన్నారు. 'ఎల్లమ్మ' సినిమాలో మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటించనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తెలంగాణ గ్రామీణ నేపథ్యం ఈ చిత్రం ఉండబోతోందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. సంక్రాంతికి రాబోయే గ్లింప్స్‌తో నటీనటులతో అన్ని విషయాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com